- ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన వైద్య సిబ్బంది
- ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ త్రిపాఠి
- కాంట్రాక్ట్ ఉద్యోగులను పూర్తిగా ఉద్యోగాల నుండి తొలగింపు
- రెగ్యులర్ ఉద్యోగుల సస్పెన్షన్
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక
- కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో బయటపడ్డ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిర్వాకం

# నిర్లక్ష్యంపై వేటు



9లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం | 16 | జనవరి | 2025 ◆ పేజీలు : 10







2లో..

# మిగిలింది... పది రోజులే..

- ఈ నెల 26 తో ముగియనున్న పురపాలిక పదవీకాలం
- నల్లగొండ జిల్లాలో 8 మున్సిపాలిటీలు.. 190 వార్డులు
- తీవ్ర నిరాశలో పాలకవర్గాలు
- ఆశించిన మేర అభివృద్ధి చేయలేదని ఆవేదన
- మళ్లీ పోటీ చేయాలనే ఆలోచన ఉన్నవారు మాత్రమే వార్డు సమస్యలపై దృష్టి
- రిజర్వేషన్లు మారుతాయనే ప్రచారం

మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీ కాలం మరో 10 రోజుల్లో ముగియనుంది. అయితే ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయలేదని పాలకవర్గాలు తీవ్ర నిరాశలో ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రగతికి నిధులు రాకపోవడంతో అభివృద్ధి చేయలేక పోయామని చాలా మంది కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన మున్సిపాలిటీలకు ఇవ్వాల్సిన నిధులు మంజూరు చేయలేదని వాపోతున్నారు.

◆ నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి



# మంచికి,మానవత్వానికి మారుపేరు ఆ యువకులు

- ఆపద ఏదైనా మేమున్నాం
- దానం చేసే గుణం, ఉన్నదాంట్లో పదిమందికి సాయం చేయాలనే కృషి వెంపటి గ్రామస్తులది

తుంగతుర్తి, జనవరి 15, (ప్రజాజ్యోతి)

దానం చేసే గుణం, మంచికి, మానవత్వానికి మారు పేరు, తనకు ఉన్నదాంట్లో పదిమందికి సాయం చేయాలనే కృషి, పట్టుదల ఆ గ్రామ యువకులది. కలిసి చదువుకోకున్నా.. కులం,మతం ఏదైనా కష్టసుఖాల్లో పాలుపంచుకుంటారు. స్నేహ హస్తం అందించి భరోసా ఇస్తారు. యువకులు అంటే ఎంజాయ్ చేయడమే కాదు, గ్రామంలో పేదలకు ఆపద వస్తే ఆదుకుంటూ,మృతుల కుటుంబాలకు, పేద విద్యార్థులకు చేయూతనందిస్తూ

మిగతా 2లో...

## ప్రభుత్వ పథకాల అమలును పకడ్బందీగా అమలు చేయాలి

- వివాదాలకు తావు లేకుండా అమలు జరగాలి
- 21 నుండి 24 వరకు గ్రామపంచాయతీ వారిగా గ్రామసభలు
- ప్రాధాన్యత క్రమంలో లబ్ధిదారుల జాబితాను ఆమోదించాలి
- 25న జిల్లా ఇన్చార్జి మంత్రితో జాబితాకు ఆమోదం
- 26 నుండి పథకాల అమలు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



10లో...

## రాష్ట్రానికి దిక్సూచిలా.. మన ఊరు - మన ఎమ్మెల్యే

5లో...

## ఇప్పటి దాకా ఒక లెక్కా.... ఇప్పటి నుంచి ఒక లెక్కా...!

6లో...

# స్థానిక పోరుపై...? యువత గురి..



- పంచాయతీ ఎన్నికలపై గ్రామాల్లో కొనసాగుతున్న చర్చ
- ఎన్నికల బరిలో దిగేందుకు యువత,నాయకుల ఆసక్తి
- ప్రజల మన్ననలు పొందేందుకు విశ్వ ప్రయత్నం
- ఉత్సవాలకు చందాలు,పండుగలకు దావతులు విరాళాల జోరు
- రిజర్వేషన్ల మార్పు నేపథ్యంలో తీవ్ర ఉత్కంఠ

2లో..

# మిగిలింది పది రోజులే..

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**

మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీ కాలం మరో 10 రోజుల్లో ముగియనుంది. అయితే ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయలేదని పాలకవర్గాలు తీవ్ర నిరాశలో ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో పట్టణ ప్రగతికి నిధులు రాకపోవడం తో అభివృద్ధి చేయలేకపోయామని చాలా మంది కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన మున్సిపాలిటీలకు ఇవ్వాల్సిన నిధులు మంజూరు చేయలేదని వాపోతున్నారు. అయితే మళ్లీ పోటీ చేయాలనే ఆలోచన ఉన్న వారు మాత్రమే వారి వార్డుల్లో తిరుగుతూ సమస్యలు పరిష్కరించడం వంటివి చేయిస్తున్నారు. పోటీ చేయాలనే ఆలోచన లేనివారు మాత్రం వార్డులను గాలికి వదిలేశారు.

**ఒకటి మినహాయించి ఏడు కేవలం చేసుకున్న బిఆర్ఎస్...**

నల్గొండ జిల్లాలో 8 మున్సిపాలిటీలు ఉన్నాయి. నల్లగొండ, మిర్యాలగూడ, నకిరేకల్, దేవరకొండ, హాలియా, చండూరు, నందికొండ, చిట్యాల మున్సిపాలిటీలలో 190 వార్డులు ఉన్నాయి. వీటన్నిటికీ 22 జనవరి 2020 న ఎన్నికలు జరగగా అదే నెల 25 తేదీన ఓట్ల లెక్కింపు జరిగింది. ఇందులో నల్లగొండ, దేవరకొండ, హాలియా, చిట్యాల, మిర్యాలగూడ, నందికొండ, నకిరేకల్ మున్సిపాలిటీల చైర్మన్ పీఠాన్ని బిఆర్ఎస్ కైవసం చేసుకోగా చండూరు మున్సిపాలిటీని మాత్రం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.

**అవిశ్వాస తీర్మానాలతో..**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లపై అవిశ్వాస తీర్మానాలు ప్రవే శపెట్టారు. నల్లగొండ మున్సిపాలిటీ విషయానికి వస్తే 48 వార్డులు ఉన్నాయి. అందులో బిఆర్ఎస్ 20, కాంగ్రెస్ 20, బిజెపి 6, ఎంఐఎం 1, ఇండిపెండెంట్ అభ్యర్థి ఒకరు గెలిచారు. కాగా అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన మందడి సైది రెడ్డి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. అనంతరం 26వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ దుబ్బ కాంతమ్మ మరణించడంతో 2021 ఏప్రిల్ 30న ఖాళీ అయిన స్థానం కోసం ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆసిమా సుల్తానా గెలుపొందింది. 2602 మొత్తం ఓట్లు ఉండగా 1958 ఓట్లు పోలయ్యాయి. ఇందులో బిఆర్ఎస్ కు 999, కాంగ్రెస్ కు 554, ఎంఐఎం 368, బిజెపికి 46 ఓట్లు వచ్చాయి. 8 జనవరి 2024 న అవిశ్వాసం పెట్టగా కాంగ్రెస్ పార్టీకి చెందిన 32 వ వార్డ్ కౌన్సిలర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఫిబ్రవరి 5 న చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇటీవలే 11వ వార్డుకు చెందిన బిజెపి కౌన్సిలర్ కంకణాల లక్ష్మమ్మ మరణించింది. పదవి కాలం పూర్తయ్యే సమయం దగ్గరగా ఉండడంతో ఎలాంటి ఎన్నిక నిర్వహించలేదు. కొంతమంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరగా ప్రస్తుతం నల్లగొండ మున్సిపాలిటీలో కి సంబంధించి కాంగ్రెస్ పార్టీ లో 37 మంది, బిఆర్ఎస్ 5, బిజెపి లో 6 గురు కౌన్సిలర్లు ఉన్నారు. మిర్యాలగూడలో 48 వార్డులు ఉండగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన తిరునగర్ భార్గవ్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, జానారెడ్డి సహకారంతో భార్గవ్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయినా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ భార్గవ్ మధ్య విభేదాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయనే ప్రచారం జోరుగా సాగుతుంది. ఇద్దరు కౌన్సిలర్లు గత కొంతకాలం క్రితం చనిపోగా ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీలో 7, బిజెపిలో 1, కాంగ్రెస్ లో 38 మంది కౌన్సిలర్లు కొనసాగుతున్నారు. నకిరేకల్ మున్సిపాలిటీకి వచ్చేసరికి 20 వార్డులు ఉండగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన రాచకొండ శ్రీనివాస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. గత ఆరు నెలల క్రితం పెట్టిన అవిశ్వాసంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన చెవిగోని రజిత మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎన్నికయ్యారు. ప్రస్తుతం బిఆర్ఎస్ లో 3 గురు, కాంగ్రెస్ లో 17 మంది కౌన్సిలర్లు కొనసాగుతున్నారు. దేవరకొండ మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా బిఆర్ఎస్ పార్టీ కి చెందిన అల్లంపల్లి నరసింహ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. అతను బిఆర్ఎస్ లో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. హాలియా మున్సిపాలిటీకి సంబంధించి 12 వార్డులు ఉండగా బీఆర్ఎస్ 5, కాంగ్రెస్ 6, ఇండిపెండెంట్ అభ్యర్థి ఒకరు గెలుపొందారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన వెంపటి పార్వతమ్మ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. గత ఫిబ్రవరి 29న పెట్టిన అవిశ్వాసం లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి నెగ్గి చైర్ పర్సన్ గా కొనసాగుతున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ లో 9, బీఆర్ఎస్ లో 3 గురు కౌన్సిలర్లు కొనసాగుతున్నారు. చండూరు లో 10 వార్డులు ఉండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన తోకల వెంకన్న మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. అనంతరం బిఆర్ఎస్ లోకి వెళ్లారు. దీంతో మూడు సంవత్సరాల అనంతరం అవిశ్వాసం పెట్టగా కోర్టు నుండి స్టే తెచ్చుకొని చైర్మన్‌గా ఆయనే కొనసాగుతున్నారు. చిట్యాల మున్సిపాలిటీలో 12 వార్డులో ఉండగా బిఆర్ఎస్ 6, ఆల్ ఫార్వర్డ్ 2, కాంగ్రెస్ 4 గురు గెలుపొందారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. శాసనసభ ఎలక్షన్లకు ముందు చైర్మన్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలోకి జంప్ చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో 8 మంది, బిఆర్ఎస్‌లో 4 గురు కౌన్సిలర్లు కొనసాగుతున్నారు. నందికొండ విషయానికి వచ్చేసరికి 12 వార్డులు ఉండగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన కర్ణ అనూష రెడ్డి చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. గత సంవత్సరం క్రితం పెట్టిన అవిశ్వాసంలో నెగ్గిన కాంగ్రెస్ పార్టీకి చెందిన తిరుమలకొండ అన్నపూర్ణ చైర్ పర్సన్ గా ప్రస్తుతం కొనసాగుతున్నారు. ఒక కౌన్సిలర్ మరణించగా ప్రస్తుతం 11 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో బిఆర్ఎస్ పార్టీలో ఒకరు, కాంగ్రెస్ లో 8 మంది కౌన్సిలర్లు, ఇద్దరు కౌన్సిలర్లు తటస్థంగా ఉన్నారు.

**--ఎన్నికలా.. ఇన్చార్జ్ పాలనా?**

ఈ నెల 26న మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ముగుస్తోంది. ఇందుకు ఇంకా 10 రోజుల వ్యవధి మాత్రమే ఉంది. ఆ తర్వాత ఎన్నికలు వచ్చే వరకు ఇన్చార్జ్ పాలన కొనసాగుతుంది. 2023 జూన్ నుంచి పట్టణ ప్రగతి నిధులు రావడం లేదు. ప్రతినెలా ఆయా మున్సిపాలిటీల జనాభా ప్రకారం రూ.30 నుంచి రూ.60 లక్షల వరకు నిధులు వచ్చేవి. ఈ నిధులు ఇప్పుడు నిలిచి పోవడంతో సమస్యలు పేరుకుపోయాయి. ఇతర ఎలాంటి నిధులు రాకపోవడంతో చేసిన పనుల బిల్లులు పెండింగ్ ఉన్నాయి.

**--రిజర్వేషన్లు మారే అవకాశం..**

గత రెండు ఎన్నికల్లో రిజర్వేషన్లు మారాయి. ఈసారి కూడా రిజర్వేషన్లు మారుతాయనే ప్రచారం జోరుగా జరుగుతోంది. గత ప్రభుత్వం రిజర్వేషన్లు పదేళ్లపాటు కొనసాగేలా మున్సిపల్ చట్టం తీసుకొచ్చింది. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలే రిజర్వేషన్లు మార్పు చేస్తూ అసెంబ్లీలో చట్టం తీసుకొచ్చింది. కొత్త చట్టం ప్రకారం ఐదేళ్లకోసారి రిజర్వేషన్లు మారుతాయి. రిజర్వేషన్లు మారితే అవకాశం వస్తుందా..? రాదా అని ఆశావహులు ఆలోచనలో పడ్డారు. ప్రస్తుతం ఉన్న వార్డుల్లో అభివృద్ధి చేసిన వారు వార్డు మారితే చేసిన వార్డులో అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అభ్యర్థిస్తామని చెబుతున్నారు. అధికార కాంగ్రెస్ తో పాటు అన్ని పార్టీలు సవాల్ గా తీసుకుని ఎన్నికల్లో పని చేసే అవకాశం ఉంది.

---

# స్థానిక పోరుపై.. యువత గురి...!

**హాలియా, జనవరి 12 (ప్రజా జ్యోతి):**

రాజకీయ నాయకులు, ప్రజా సేవ పై ఆసక్తి ఉన్న యువత దృష్టి స్థానిక సంస్థల నోటిఫికేషన్ వెలువడక ముందే పోటీలో ఉండాలని పంచాయతీ ఎన్నికలపై పడింది. గతంతో పోలిస్తే ఎన్నడూ లేనంత విధంగా ఈసారి యువత రాజకీయాల్లోకి రావడానికి అదే విధంగా సర్పంచ్ పదవిపై పోటీ చేసేందుకు మక్కువ ఎక్కువ చూపిస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇటు అధికార పక్షం అటు ప్రతిపక్షంలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. గ్రామాలలో రచ్చబండ ప్రధాన కూడలిలో పెద్ద మనుషులతో కలుస్తూ ఏం పెద్దమ్మ బాగున్నారా.. ఏం తాత ఎలా ఉన్నావు ఈసారి సర్పంచ్ కి నిలబడదామని అనుకుంటున్నాను, ఒకసారి కలిసి వెళ్ళిపోదామని వచ్చాను, అని మాట ముచ్చట కలుపుతున్నారు. ఇది ఇలా ఉంటే పంచాయతీల పాలకవర్గాల పదవి కాలం ముగిసి స్పెషల్ అధికారుల పరిపాలనలో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని పలువురు రాజకీయ విశ్లేషకులు ఆరోపిస్తున్నారు. దీంతో వీలైనంత తొందరగా రిజర్వేషన్ల సర్వే ప్రక్రియ ముగించి వెంటనే జనవరిలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి ఫిబ్రవరి మాసంలో మూడు విడుతలలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అధికారులను సమాయత్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. నూతన ప్రజాప్రతినిధులను ఎన్నుకునేందుకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తైన వెంటనే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడానికి స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం దృష్టి సారించాయి. మండల, జిల్లా పరిషత్ ల కాలం కూడ ముగిసింది. మునిసిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం మరో కొద్ది రోజులలో ముగియనుంది. ఈ నేపథ్యంలో గ్రామాల్లో మున్సిపాలిటీలో పోటీ చేసేందుకు రాజకీయ నాయకులు, యువత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తు మొదలు పెట్టడంతో నియోజకవర్గంలోని గ్రామాలు, మున్సిపాలిటీలలోని యువత మేము సైతం స్థానిక సంస్థల సమరానికి సిద్ధం అంటూ యువత ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. గ్రామాలలో వార్డుల వారిగా ఓటరు జాబితా సిద్ధం చేసి అధికారులు ఆయా గ్రామాలలో సిద్ధంగా ఉంచడంతో ఆశావహుల్లో సరికొత్త ఉత్సాహం నెలకొన్నది. మరో వైపు గ్రామంలోని ముఖ్య నాయకులను కలుస్తూ వారి ఆశీస్సులను పొందేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. రిజర్వేషన్లు అనుకూలిస్తే సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ఆశావహులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఉన్నత విద్యను అభ్యసించిన యూనివర్సిటీ యువకులు, కాంట్రాక్టరులు, విద్య వేత్తలు, వ్యాపారం చేసే యువత సైతం గత కొన్ని పరియాయల నుంచి రాజకీయాలంటే ఆసక్తి చూపని యువత గత కొన్ని నెలలుగా వారి ధోరణిలో మార్పు కనిపిస్తుంది. రోజూ ఊరిలో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారం సామాజిక సేవ చేయడానికి దృష్టి సారిస్తున్నారు. ప్రజల్లో గుర్తింపు పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల్లో నిల్చుంటే ప్రజల మన్ననలు పొందేలా పనితీరు మార్చుకుంటున్నారు. చాలామంది నాయకులు సర్పంచ్ పదవి నుంచే రాజకీయ ప్రస్థానాన్ని మొదలు పెట్టి ఓ అవకాశం గా తీసుకుంటారు. గ్రామంలో, మండలంలో పట్టు పెంచుకుంటే ఏ రాజకీయ పార్టీలోనైనా నేతగా ఎదిగే అస్కారం ఉండడంతో మొదట స్థానిక పదవుల్లో నెగ్గేందుకు చాలామంది ప్రయత్నం చేస్తారు. ఒక రకంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు చాలామంది రాజకీయ ప్రస్థానానికి మొదటి మెట్టుగా భావిస్తారు. రానున్న జీపీ , పరిషత్ ల ఎన్నికలను తమ రాజకీయానికి నాందిగా చేసుకోవాలని యువత భావిస్తుంది. రాజకీయ పదవులతో ప్రజా సేవ చేయడంతో పేరు ప్రఖ్యాతలు పొందే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.

**మంచి చెడు ఏదైనా అక్కడ...**

స్థానిక సంస్థల రాజకీయ చదరంగంలోకి యువ నాయకత్వంతో అడుగులు వేస్తున్నారు. పుట్టిన ఊరిలో మార్పు కొరకు సేవ చెయ్యాలనే అంకితభావంతో ఇంటింటికి పరిచయం అయ్యేందుకు బాటలు వేసుకుంటున్నారు. గ్రామంలో ఏ మూలన మంచి చెడు ఏదైనా ముందు వరుసలో ఉండి వారిని ఆకర్షించే పనిలో పనిలో నిమగ్నం అవుతున్నారు. పండుగ ఏదైనా వాటికి అనుగుణంగా తోచిన కాడికి విరాళాలు రూపంలో గ్రామస్థాయిలో అందరి దృష్టిని తమ వైపు మళ్లించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఏదేమైనా యువత స్థానిక సమరంలో పోటీ చేసేందుకు ఉవ్విళ్లూరుతున్నారు.

**కాంగ్రెస్ పార్టీ నుంచి ఎక్కువ పోటీ**

ఈసారి గ్రామంలో గెలిచి సర్పంచ్ సీట్ లో కూర్చోవాలనే లక్ష్యంగా పెట్టుకున్న లీడర్లు గ్రామాలలో జరిగే కార్యక్రమాలకు పోటీపడుతూ హాజరవుతున్నారు. కాంగ్రెస్ తరపున ఎక్కువమంది పోటీకి ఆసక్తి చూపుతున్నారు. ఇందుకోసం సంక్రాంతి సందర్భంగా ఆడవాళ్లకు ముగ్గుల పోటీలు, యువతకు క్రికెట్ పోటీలు ఏర్పాటు చేస్తూ పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నారు. పోటీలో ఉండే యువ నాయకులు ఒకరి తరువాత ఒకరు యువతకు దావత్ ఏర్పాటుచేసి మచ్చిక చేసుకుంటున్నారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ తరుపున పోటీ చేసేందుకు సైతం కొన్ని గ్రామలలో పోటీ నెలకొంది.

---

## మంచికి, మానవత్వానికి మారుపేరు ఆ యువకులు

(మొదటి పేజీ తరువాయి...)

ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు...మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన యువకులు. వివరాల్లోకి వెళ్లితే వెంపటి గ్రామానికి చెందిన భువనగిరి లక్ష్మీనారాయణ (42) గ్రామంలో ఆర్ఎంపీగా వైద్యం చేస్తూ అందరి మన్ననలు పొందుతూ ఎంతో మంచి పేరు సంపాదించుకున్నాడు. ఇటీవల ఆకస్మికంగా చనిపోవడంతో గ్రామస్తులు, యువకులు, తనతో చదువుకున్న చిన్ననాటి స్నేహితులు దిగ్భ్రాంతికి గురయ్యారు. దీంతో లక్ష్మీనారాయణ భార్య పిల్లలు దిక్కుతోచని స్థితిలో ఉండడంతో గ్రామ యువకులు సంఘటితంగా ఒకటై కుటుంబాన్ని ఓదార్చి అండగా నిలిచి ఐక్యతకు, మానవత్వానికి అర్థం చెప్పారు. చిన్న వయసులో భర్తను కోల్పోయిన అతని భార్య ఇద్దరు పిల్లలు తీవ్ర దుఃఖంలో ఉండగా మేమున్నామని తెలియజేసి సోషల్ మీడియాను వేదికగా చేసుకొని తమ ఆర్థిక భాగస్వామ్యంతో పాటుగా.. తెలిసిన మిత్రులు శ్రేయోభిలాషులను వెంకన్న కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని కోరారు. అందరి నుంచి రూ.80000 సేకరించారు. బుధవారం లక్ష్మీనారాయణ దశదిన కర్మ రోజు తన కూతురి పేరు మీద పోస్ట్ ఆఫీస్‌లో డిపాజిట్ చేసి బాండ్లు పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో ఒకరైన లక్ష్మీనారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ మా సంకల్పానికి చేయూతనందిస్తున్న గ్రామస్తులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మృతుడి భార్య మాట్లాడుతూ.. మా కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచి, మనో ధైర్యాన్నిచ్చిన గ్రామస్తులకు, యువకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## అడ్డగూడూరు మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో

# ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

### విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన మెర్సీ ఇంటర్నేషనల్ ఆర్గనైజర్ ఫౌండర్ టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటుకల చిరంజీవి



**అడ్డగూడూర్ జనవరి 15 (ప్రజాజ్యోతి)**

అడ్డగూడూరు మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కీ'శే"కు మారి మెర్సీశ్రీ 15వ జయంతి సందర్భంగా మెర్సీ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ వారి సహకారంతో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెర్సీ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ చైర్మన్ ఇటికాల లత-చిరంజీవి హాజరయ్యారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రైజ్ మనీ అందజేశారు. అలాగే ముగ్గుల పోటీలు పాల్గొన్న 45 మంది ఆడపడుచులందరికీ వ్యక్తిగత బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా నుండి భౌతికంగా దూరమైన కానీ తన జ్ఞాపకాలు మా మదిలో ఎప్పటికీ నిలిచిపోతాయి అని మా పాప మెర్సీ పేరిట ఒక సంస్థను ఏర్పాటు చేసి ఈ రాష్ట్రంలో ఎంతో మంది పేద ప్రజలకు సేవలు అందించడం నిరుపేద విద్యార్థులకు మాకు తోచిన ఆర్థిక సహాయాలు అందిస్తూ ముందుకుసాగుతున్నసంస్థమాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అడ్డగూడూరు మండల అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్, బ్యాంకు చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి,, డిసిసి జిల్లా కార్యదర్శి నిమ్మకోటి జోజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, చిత్తలూరి సోమయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం సత్యనారాయణ, బాలెంలా సైదులు, శ్రీనివాస్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు చిప్పలపల్లి పరుశరాములు, గంగయ్య, మహిళా కాంగ్రెస్ నాయకురాలు వినోద, వియాల లక్ష్మి , నాయకులు బాలెంల సురేష్, మేడబోయిన శ్రీను, జనార్ధన్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మేకల పవన్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పై గ్రామాలలో క్షేత్రస్థాయిలో సర్వే



**నాంపల్లి, జనవరి, 15(ప్రజా జ్యోతి):**

రైతు భరోసాకి సంబదించి వ్యవసాయేతర భూమి, సాగుకు యోగ్యం కానీ భూములని గుర్తించడానికి జనవరి 16నుంచి 20వరకు మండలంలోని 32 గ్రామపంచాయతీలలో వ్యవసాయ శాఖ మరియు రెవెన్యూ శాఖ నుండి అధికారులు ఇంటింటికి పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తారని నాంపల్లి మండల పరిషత్ అధికారి మేరీ స్వర్ణకుమారి, తహశీల్దార్ గుగులోత్ దేవాసింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో రైతు భరోసాపై సర్వే అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసాకి సంబంధించి ఇంటింటి సర్వే క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. రైతులు వ్యవసాయేతర భూమి, సాగుకు యోగ్యం కానీ భూమి పట్టా కలిగిన రైతులు, అదేవిధంగా లేఅవుట్ వెంచర్ సంబంధించిన వారు కూడా అందుబాటులో ఉండాలని తెలిపారు. సర్వే అధికారులు ఎలాంటి తప్పుడు సమాచారం సేకరించకూడదని పేర్కొన్నారు. రైతులు సర్వే అధికారులకు సహకరించాలని కోరారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా మొదటి విడతలో కొత్త రేషన్ కార్డులు మంజూరైనట్లు తెలిపారు. రేషన్ కార్డు మంజూరు కాని వారికి రెండవ విడతలో వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎస్ ఝాన్సీ, ఏపీవో జి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజాన్ని చైతన్యపరిచేది పాటలే



### యూట్యూబ్ ద్వారా అనేకమంది తమ ప్రతిభను కనబరుస్తున్నారు

### యువ సింగర్ ఇంద్ర కుమార్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి

**కోదాడ టౌన్, జనవరి 15 (ప్రజాజ్యోతి):**

పాటల సిడి ఆవిష్కరణలో సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ సమాజాన్ని చైతన్యం పరచడంలో పాటల ద్రోహదపడతాయని, అనేకమంది యువత యూట్యూబ్ ద్వారా తమ ప్రతిభను కనబరిచారని సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. యూట్యూబ్ పాటల గాయకుడు రచయిత కొమరబండ గ్రామానికి చెందిన దేవపంగు ఇంద్ర కుమార్ స్వయంగా రచించి పాడిన శ్రీ లింగమంతుల స్వామి గొల్ల గట్టు జాతర పాటల సిడిని మంగళవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇంద్రకుమార్ గత కొంతకాలంగా అనేక పాటలను పాడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. ఎప్పుడు ఎవరో అవకాశం ఇస్తారని ఎదురు చూసుకోకుండా సోషల్ మీడియాని వేదికగా చేసుకొని తన ప్రతిభను కనబరిచి అనేకమంది యువతకు స్ఫూర్తిగా నిలిచారని నేటి యువత ఇంద్ర కూమార్ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. వారు పాడిన లింగమంతుల స్వామి గొల్ల గట్టు జాతర పాటలు ప్రజల ఆదరణ పొందాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పడిశాల రఘు , గూగులోతు సురేష్, పుట్టా వెంకటేష్, నేలమర్రి శ్రీకాంత్, సాయి, కృపారావు, గణేష్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## సెల్ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరం

### మీ కుటుంబానికి మీ అవసరం ఉంది... సెల్ఫోన్ తో కాదు: ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్



**కోదాడ టౌన్, జనవరి 15 (ప్రజాజ్యోతి):**

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యతని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. బుధవారం జాతీయ రోడ్డు భద్రత మసోత్సవల్లో భాగంగా కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద సెల్ ఫోన్ డ్రైవింగ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ.. సెల్ ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, వాహనాలు వేగంగా నడిపి ప్రమాదాలకు గురి కావద్దని కోరారు. రహదారి నిబంధనలు ఉల్లఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్సు రద్దు చేసి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల నియంత్రణ కూలిపోయి ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. అకస్మాత్తుగా ఎదురుగా ఏదైనా వస్తే వాహనంపై నియంత్రణ కొల్పోయి ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్ తో వాహనదారులు ప్రాణాల పైకి తెచ్చుకుంటున్నారని ఎస్సై ఆవేదన వ్యక్తం చేశారు. మీ కుటుంబానికి మీ అవసరం ఉందని రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండి ప్రమాదాలకు దూరంగా ఉండాలని ఎస్సై సూచించారు.

## ఆశ్రీ ఫౌండేషన్ సంక్రాంతి పండుగ గిఫ్ట్స్



**గరిడేపల్లి, జనవరి 15 (ప్రజా జ్యోతి ):**

ప్రతి సంక్రాంతి లా ఈ సంక్రాంతి కి ఆశ్రీ ఫౌండేషన్ వారు గిఫ్ట్స్ అందచేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కందుల వీర నారాయణ రెడ్డి,కస్తూరి లా కుమారుడు, కోడలు పూర్ణి కిషోర్, మనవరాలు పూర్విక రామ్ లు ఆశ్రీ ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం ఏదో ఒక గిఫ్ట్ ఇస్తున్న క్రమంలో ఈ సంవత్సరం కూడా ఎస్సీ కాలనీలోనీ అరవై కుటుంబాలకు 96000 వేల రూ.విలువగల సోలార్ ఎల్ ఈడి లైట్స్ నీ గిఫ్ట్స్ గా ఇచ్చారు. విస్తృత సేవా కార్యక్రమాల ద్వారా నిత్యం చదువుకునే పిల్లలకు, పేద ప్రజలకు సహాయసహకారాలు అందిస్తున్న ఈ ఆశ్రీ ఫౌండేషన్ పై గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తుంగతుర్తి, జనవరి 15, (ప్రజా జ్యోతి ):**

తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన బోనగిరి లక్ష్మీనారాయణ (42) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం విధితమే. బుధవారం మృతుడి దశదినముకర్మకు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, తుంగతుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు కుమారుడు బిజెపి నాయకులు సంకినేని వరుణ్ రావు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట బిజెపి నాయకులు కంచర్ల నరసింహారెడ్డి, గుండగాని అంజయ్య, చేపూరి నాగరాజు, పుల్లూరు యాకమల్లు, గుండగాని మల్లయ్య, నరేందర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేసారపు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అడ్డగూడూర్, జనవరి 15 (ప్రజాజ్యోతి )**

అడ్డగూడూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బొడ్డుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేసరపు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం కేకు కట్ చేసి మిఠాయి పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్, పిఎసిఎస్సి చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, డిసిసి కార్యదర్శి నిమ్మనగోటి జోజి, మెర్సీ ఇంటర్నేషనల్ ఫౌండర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటుకల చిరంజీవి, టీపిసిసి రాష్ట్ర నాయకులు బాలెంల సైదులు, మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, చిత్తలూరి సోమయ్య, పాశం సత్యనారాయణ, ఆసర్ల బీరుమల్లు గోలి రాంరెడ్డి, మంటిపల్లి గంగయ్య, బాలెంల సురేష్, మేకల పవన్, డప్పు వెంకన్న, మందుల సోమన్న, జనార్ధన్, నరేష్, మచ్చగిరి, సూర్య కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ పులి వెంకటేశ్వర్లు కు ఎస్ఐ గా పదోన్నతి



*కోదాడ టౌన్, జనవరి 15 (ప్రజాజ్యోతి):*
కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న పులి వెంకటేశ్వర్లు ఎస్ఐ గా పదోన్నతి పొందారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఉన్నతాధికారులు ఎస్ఐగా ఉత్తర్వులు అందజేశారు. కోదాడ మండలం గుడిబండ కు చెందిన పులి వెంకటేశ్వర్లు పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా ఉద్యోగం పొంది అంకితభావంతో విధులు నిర్వహిస్తూ అంచలంచలుగా పదోన్నతులు పొంది ఎస్సైగా ఎదిగారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందరు సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు పదోన్నతి రావడం ఎంతో ఆనందంగా ఉన్నదని ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా వెంకటేశ్వర్లు ఎస్సైగా పాల్గొన్నది పొందడం పట్ల పలువురు మిత్రులు బంధువులు పోలీసు శాఖ ఉద్యోగులు వెంకటేశ్వరులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## వరవర రంగనాయక స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



*కోదాడ టౌన్, జనవరి 15 (ప్రజాజ్యోతి):*
కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ వరవర రంగనాయక స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి అధ్యక్షతన ముగ్గుల పోటీలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వరవర రంగనాయక స్వామి దేవాలయాలను ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రంగురంగుల ముగ్గులను వేశారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన ఆరుగురికి నగదు రూపేనా మహిళలకు అందించారు. శ్రీ వరవర రంగనాయక స్వామి కమిటీ సభ్యులు మొదటి బహుమతి నగదురూపమైన ప్రకటించి దానిని జంగం మౌనిక 6016 రూపాయలు అందించారు. మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ ఇర్ల నారపురెడ్డి రెండో బహుమతిని నగదురు పైన ప్రకటించి దానిని బండారు త్రివేణి కి 5016బహుమతిగా అందించారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పోలే దేవా మూడవ బహుమతి ప్రకటించి జక్కి లక్ష్మి కి 4016రూపాయలు అందించారు. పెదమర్తి వెంకట్రావు నాలుగవ దాతగా వ్యవహరిస్తూ పిలత బహుమతిగా 3016 అందించారు. కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాంరెడ్డి ఐదవ బహుమతిగా అరుణ రెడ్డికి 2016 అందించారు. సాయి చంద్రకళ ఫెర్టిలైజర్స్ ప్రోప్రైటర్ నాగేంద్రబాబు ఆరో బహుమతిగా వ్యవహరిస్తూ గెలుపొందిన బల్గూరి శ్రావణి కి 1016 రూపాయలు అందించారు. ముగ్గుల పోటీలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు కంపసాటి నాగరాజు, సీతయ్య, లింగంపల్లి బిక్షం, గురువులు, ఉల్లి నాగలక్ష్మి, బల్గురు సైదులు, కత్తి కోటేశ్వరరావు, సుమన్ రెడ్డి, బండి రవి, శంకర శెట్టి గోపాల్, బండి చిన్నకోటయ్య, పప్పుల మదార్, కాసాని సత్యం కొండా నరసింహారావు, జాంబిశెట్టి నాగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ముచ్చటించి.. గురువులను సన్మానించి





### ఆర్థిక సహాయం అందజేసి.. స్నేహానికి అర్థం చెప్పారు

### వెంపటి లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*తుంగతుర్తి, జనవరి 15, (ప్రజాజ్యోతి):*
తీపి గుర్తులు.. మధుర జ్ఞాపకాలు.. తమ చిన్ననాటి స్మృతులకు వేదికగా మారింది వెంపటిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. 20సంవత్సరాల క్రితం అదే పాఠశాలలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు బుధవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం ఆద్యంతం భావోద్వేగాల నడుమ సాగింది. 2003-04 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. బతుకు పోరాటంలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగస్తులయితే మరి కొంతమంది వివిధ రంగాలలో స్థిరపడగా పేద ధనిక భేదం లేకుండా 20సంవత్సరాల వెనకకు వెళ్లి చిన్నవారిగా మారి తమ వయస్సు, హోదాలను మరిచి బాల్య స్మృతులను నెంబర్ వేసుకుంటూ ఆడి పాఠశాలలో వారు చదువుకున్న తరగతి గదులను, క్రీడా ప్రాంగణమును, చిలిపి చేష్టలను, గురువుల దండనలు, వారి ఆప్యాయతను గుర్తుచేసుకొని ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు మేళ, తాళాలు, చప్పుళ్లతో, పూలు చల్లుతూ సాంప్రదాయ పద్ధతిలో సభా స్థలానికి ఆహ్వానించారు. అనంతరం వారిని సన్మానించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ..ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. వివిధ రంగాలలో ఈరోజు నిలదొక్కోవడానికి అప్పుడు ఉపాధ్యాయులు అందించిన చదువు, క్రమశిక్షణ నే అని కొనియాడారు. అందరి కష్ట సుఖాలు తెలుసుకుని తమ బ్యాచ్ లో నిరుపేదరాలైన కథ రోజు నిర్మలకు పూర్వ విద్యార్థులు అందరు కలిసి రూ.40వేలు, పద్మావతి ఉపాధ్యాయురాలు రూ 10వేల ఆర్థిక సహాయం అందించి ఆమెకు మనోధైర్యాన్ని ఇచ్చి స్నేహానికి అర్థం చాటి చెప్పి వీడ్కోలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ , మాధవ రావు, బాబు, రవి కుమార్, భాస్కర్ రెడ్డి, పద్మావతి, కోరుకొప్పుల సత్తయ్య, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి



*వలిగొండ జనవరి15(ప్రజాజ్యోతి ):*
యువతకు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రముఖ పారిశ్రామికవేత్త జిల్లా కాంగ్రెస్ నాయకులు చేగూరి మల్లేశం అన్నారు. మండలంలోని టేకులసోమారంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి గ్రామస్థాయి క్రీడలు 4 రోజులుగా నిర్వహించి విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. క్రికెట్ క్రీడల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రేఖల శశాంక్ టీమ్ కు 5116, ద్వితీయ బహుమతి సర్వాయి పాపన్న యూత్ టీమ్ కు 2116, వాలీబాల్ క్రీడల్లో ప్రథమ బహుమతి రేఖల శశాంక్ టీమ్ కు 2116, ద్వితీయ బహుమతి అంబెడ్కర్ యూత్ జూనియర్ టీమ్ కు 1116, ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి మీసాల స్రవంతికి 2116, ద్వితీయ బహుమతి నందినికి 1516, తృతీయ బహుమతి చేగూరి సౌందర్యకు 1116, లుకన్సోలేషన్ బహుమతులు చేగూరి మల్లేశం సౌజన్యంతో అందజేశారు.

## రోడ్డు ప్రమాదంలో బ్రాహ్మణవెల్లంల వాసి మృతి

*చిట్యాల జనవరి 15 ప్రజాజ్యోతి*



రోడ్డుప్రమాదంలో నార్కట్పల్లి మండలం బ్రాహ్మణవెల్లంలకి చెందిన వ్యక్తి మృతి చెందాడు. పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం నార్కట్పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన బాగస్వామి (33) సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం రాత్రి తన అత్తగారింటికి గుండ్రంపల్లి గ్రామానికి ద్విచక్ర వాహనంపై బయలుదేరగా మార్గమధ్యం వెలిమినేడు గ్రామ సమీపంలో జాతీయ రహదారి పై గుర్తుతెలియని వాహనం వెనుక నుండి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతుని భార్య అరుణ ఇచ్చిన ఫిర్యాదు పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని డిమాండ్

### వేయి గొంతులు, మండే మాదిగలు గుండెచప్పుడు

### మహా ప్రదర్శన విజయవంతం చేయాలని పిలుపు

*నాంపల్లి, జనవరి, 15(ప్రజా జ్యోతి ):*
ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 07న హైదరాబాద్ లో నిర్వహించబోయే వెయ్యి గొంతులు-లక్ష డప్పులు మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బుసిపాక రణవీర్ మాదిగ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బుసిపాక నరేష్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి బుసిపాక రణవీర్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు బుసిపాక ఏడుకొండలు మాదిగ పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల భవిష్యత్తు ఉంటుందన్నారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఆగస్టు 01న సుప్రీంకోర్టు వర్గీకరణ రాష్టాలు చేసుకోవచ్చని తీర్పునిస్తే తెలంగాణ రాష్టంలో అమలు చేయకుండా కాలయాపన చేస్తునందుకు నిరసనగా ఫిబ్రవరి 07న మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వెయ్యి గొంతులు లక్ష డప్పులు మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శనకు ప్రతి ఇంటికి తాళం పెట్టి మన ఇంటిల్లో అందరు సంకకు డప్పు వేసుకొని హైదరాబాద్ చేరుకోవాలన్నారు. మాదిగల శక్తిని ఈ ప్రపంచానికి నాంపల్లి మండల మాదిగ, ఉప కులాలు చాటి చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సలహాదారు బుసిపాక లక్ష్మయ్య మాదిగ, అధికార ప్రతినిధి జోగు యాదయ్య మాదిగ ,ప్రధాన కార్యదర్శి నారపాక విజయ్, ఎంఎస్పి మండల అధ్యక్షుడు కొండ్రపల్లి సురేష్ మాదిగ, శివ, మహేష్ మండల మాదిగ నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రానికి దిక్సూచిలా..
# మన ఊరు - మన ఎమ్మెల్యే





### వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**– ఆమనగల్లు రామలింగేశ్వర ఆలయంలో వాల్ పోస్టర్ల ఆవిష్కరణ**

**– ప్రతి పేదింటికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందేలా కార్యక్రమాల రూపకల్పన**

**– డబ్బుల కోసం రాజకీయాల్లోకి రాలేదు... పేదల సేవ కోసమే వచ్చానంటూ స్పష్టీకరణ**

**– మహా శివరాత్రి నుండి 'ఈశ్వర బంధం 'పునః ప్రారంభం**



**మిర్యాలగూడ, జనవరి 15,( ప్రజాజ్యోతి ):** డబ్బు సంపాదన కోసం తాను రాజకీయాల్లోకిరాలేదని,ప్రజలకు సేవచేసేందుకు వచ్చానని ప్రతి పేదింటికి మేలు జరిగేలా సంక్షేమ పథకాలు అందేలా ' మన ఊరు – మన ఎమ్మెల్యే పేరిట ' వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). కనుమ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం తనకు కలిసి వచ్చిన సెంటిమెంట్ వేములపల్లి మండలంలోని ఆమనగల్లు రామలింగేశ్వర స్వామి దేవాలయం లో ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్ లతో కల్సి ఆవిష్కరించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి భారీ కాన్వాయ్ తో బయలుదేరిన ఎమ్మెల్యేకు ఆమనగల్లులో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికాయి. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కార్యక్రమాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ లతో పాటు, తన సొంత ఖర్చులతో పేదల కోసం వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. మన ఊరు మన ఎమ్మెల్యే విధివిధానాలను రెండు రోజుల్లో వెల్లడిస్తానని తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తన ధ్యేయంగా ఉన్నానని, డబ్బులు సంపాదన కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని స్పష్టం చేశారు. తన తల్లి అకాల మరణం వలన గతంలో చేసిన కొన్ని సేవా కార్యక్రమాలకు విరామం పెట్టాల్సి వచ్చిందని దీనిని సాకుగా చూపుతూ కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. గతంలో ఆగిపోయిన ఈశ్వర బంధం కార్యక్రమం శివరాత్రి పర్వదినం నుండి పునః ప్రారంభిస్తామని వెల్లడించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులు గుర్తించాలని కుల మతాలు రాజకీయ పార్టీలకతీతంగా ప్రతి పేదవాడికి మేలు జరిగేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రాధాన్యత క్రమంలో అన్ని పనులు జరిగేలా తాను కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో వ్యక్తిగత అవసరాలు, పంచాయతీలు తన వద్దకు తీసుకురావద్దని కోరారు. పేదలకు మేలు జరిగే పనులు ఏమున్న చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, కార్యకర్తల కోసం 24 గంటలు తాను ముందుండి పనిచేస్తానన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో గ్రామ గ్రామాన పర్యటించి సమస్యలను గుర్తించే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలను కోరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిపే ధ్యేయంగా సమిష్టిగా పని చేయాలని కోరారు. అభివృద్ధి పనుల్లో తెలంగాణ రాష్ట్రానికి మిర్యాలగూడ నియోజకవర్గాన్ని దిక్సూచిలా చేసేలా సమిష్టిగా తనతో కలిసి రావాలని కోరారు. పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిరుమర్రి కృష్ణయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, జిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, వేములపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, పుట్టల కురుపయ్య, దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, పిల్లల సందీప్, బెజ్జం సాయి, చిలుకూరి బాలకృష్ణ, పగిడి రామలింగయ్య యాదవ్, చల్ల అంజి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

---

## ముగ్గుల పోటీలు మహిళల్లో సృజనాత్మకతను వెలికితీస్తాయి

**–ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి**




**హుజూర్ నగర్, జనవరి 15(ప్రజా తి )** ముగ్గుల పోటీలు మహిళల్లో సృజనాత్మకతను వెలికి తీస్తాయని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. బుధవారం పట్టణం లోని 10వ వార్డు లోసిపిఎం పార్టీ అద్వర్య లో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్ని మాట్లాడుతూ మహిళలు వంట గదికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండి మహిళలు అభివృద్ధి చెంది స్వయం శక్తితో నిలబడాలన్నారు. గతంలో మహిళ లు బయటికి రాని రోజుల్లో మల్లు స్వరాజ్యం, చాకలి ఐలమ్మ వంటి ఎంతో మంది చేసిన పోరాటాల వల్ల నేటి మహిళ ల కు ఈ మాత్ర హక్కులు ఐన ఉన్నాయి అని అన్నారు. నేటి మహిళ లు మహిళా సమస్యల పై అవగాహన కలిగి ఉండి ఆ సమస్యల పై పోరాటాల కు దైర్యం గా ముందుకు రావాలి అనిపిలుపునిచ్చారు. అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం , వట్టేపు సైదులు, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తంగెళ్ల వెంకట చంద్ర, మద్దెల జ్యోతి, నాయకులు రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, శాఖ కార్యదర్శి దుగ్గి వేణు కౌన్సిలర్ త్రివేణి, డైరెక్టర్ ఇందిరాల లక్ష్మి, పాశం వెంకట నారాయణ, ఇందిరాల శ్రీను, ఇందిరాల నరసింహ, ఇందిరాల రామున్యాయ నిర్ణేతలు పద్మ కుమారి, పబ్బతి స్రవంతి రేపాకుల కోటయ్య , దుగ్గి వర్మ, కొప్పుల రాంరెడ్డి, రేపాకుల చంద్రశేఖర్, దుగ్గి సాయి, వర్మ గూడేపు గోపి పాల్గొన్నారు.

---

## తిరుమల శ్రీవారి వైకుంఠ దర్శనం చేసుకున్న టీజీ. లింగం గౌడ్



**నార్కట్ పల్లి జనవరి 15( ప్రజాజ్యోతి )** మండల కేంద్రానికి చెందిన నేస్తం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా" టీజీ. లింగం గౌడ్ బుధవారం తిరుమల వెంకటేశ్వర స్వామిని వైకుంఠ దర్శనం చేసుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా బుధవారం తెల్లవారుజామున శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం కూడా వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో మరిన్ని కార్యక్రమాల్లో పాల్గొనడానికి శక్తి ప్రసాదించాలని ఆయన స్వామి కోరారు. తెలంగాణలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతాలతో గడపాలని తెలుపుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు విద్యుత్తు అంతరాయం

**గరిడేపల్లి,జనవరి 15(ప్రజా జ్యోతి ):** నేడు విద్యుత్తు అంతరాయం కలుగుతుందని ఏఈ సాయి కృష్ణ తెలిపారు.గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పట్టణంలో కల్మలచెరువు రోడ్డు వెడల్పులో భాగంగా టౌన్ ఫీడర్ పరిధిలో 11కేవీ కరెంట్ స్తంభాలు మార్పు పనులు జరుగుతున్నందున మధ్యాహ్నం 12–00 గంటల నుండి సాయంత్రం 05–00 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున వినియోగదారులు సహకరించగలరు.

## క్రాంతి కుమార్ కందుల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో కొమరబండ లో ఘనంగా ముగ్గుల పోటీలు

### పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు



**కోదాడ టౌన్, జనవరి 15 (ప్రజా జ్యోతి ):** పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామం 11వ వార్డులో మకర సంక్రాంతి సందర్భంగా కూరపాటి క్రాంతి కుమార్, కందుల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.మహిళలు రకరకాల రంగులతో సంక్రాంతి పండుగ ఉట్టిపడేలా ముగ్గులను వేశారు. ఈ పోటీలలో గెలిచిన వారికి బహుమతులను నిర్వాహకులు అందజేశారు. మొదటి బహుమతి తమ్మిశెట్టి నాగలక్ష్మి, రెండవ బహుమతి కోకిల దివ్య బేబీ ,మూడవ బహుమతి దార కావ్య లకు బహుమతులను అందించారు.ముగ్గుల పోటీలతో పాటు మహిళలకి మగవారికి తాడు గుంజుడు ఆట అదే విధముగా ఉట్టి కొట్టుడు ఆట మహిళలతో కోలాటం ఆటలు ఆడించి సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోరి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బండ్ల మహేష్, గుజ్జ ప్రశాంత్, కందుల చరణ్, కందుల ఉపేందర్, పట్ట వివేక్, పట్టా శ్రీరాములు తదిరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పెన్‌పహాడ్ జనవరి 15(ప్రజా జ్యోతి ):**

మండలపరిధిలోని అన్నారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2004–2005 బ్యాచ్ విద్యార్థులు 20 ఏళ్లు పూర్తి కావడంతో, విద్యను బోధించిన గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు వివిధ హోదాలో స్థిరపడిన ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న 80 మంది పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంన్నారుకార్యక్రమంలో హెచ్‌ఎం .ఎర్రం శెట్టి అంజయ్య ఉపాధ్యాయులు. ఎగ్గడి రామనాథం. బోళ్ల సంజీవరెడ్డి. కర్నాటి శ్రీశైలం. సోమ గాని వెంకట మహేశ్వర్. ఆనాటి అటెండర్లు దేవులపల్లి వెంకటేశ్వర్లు. చెరువుపల్లి సక్కుబాయమ్మ. మరియు 80 మంది పూర్వ విద్యార్థులు 2004––2005 సంవత్సరం పూర్వ విద్యార్థులు.పాల్గొన్నారు.

కలెక్టర్ ఆకస్మిక పర్యటన

## తాసిల్దారుతో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు



**ఆలేరు, జనవరి 15 (ప్రజాజ్యోతి ):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల రికార్డులను తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.బుధవారం జిల్లా లోని ఆలేరు, యాదగిరిగుట్ట,రాజాపేట మండలాల్లోగల తహసీల్దార్ కార్యాలయాన్నిసందర్శించి, ఇందిరమ్మ ఇండ్ల రికార్డ్ లను మరియు రైతు భరోసా రికార్డ్ లను పరిశీలించారు.అధికారులందరూ నిబద్ధతతో పని చేయాలన్నారు.పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని, డేటా ఎంట్రీ లో ఎలాంటి తప్పుడు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈరోజు సాయంత్రం వరకు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ వర్కాల వెంకటయ్య కు ఎస్ఐ గా పదోన్నతి



**నాగారం జనవరి 15, ప్రజాజ్యోతి**

నాగారం పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న వర్కాల వెంకటయ్య(వెంకట రాములు )ఎస్ఐ గా పదోన్నతి పొందారు. బుధవారం జిల్లా ఎస్పీ ఎస్ఐ బ్యాడ్జిని అందజేసి అభినందించారు.నెమ్మికల్ గ్రామానికి చెందిన వెంకటయ్య పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా ఉద్యోగం పొంది అంకితభావంతో విధులు నిర్వహిస్తూ అంచలంచలుగా పదోన్నతులు పొంది ఎస్సైగా ఎదిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. పదోన్నతి పొందడం ఎంతో గర్వంగా ఉన్నదని అన్నారు. ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సైగా పాదోన్నతి పొందడం తో నాగారం పోలీసు స్టేషన్ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

# ఇప్పటి దాకా ఒక లెక్కా....
# ఇప్పటి నుంచి ఒక లెక్కా...!

**గ్రూపులు కడితే.... అందరి లెక్కలు తేలుస్తా..!**

**- స్థానికంలో....పనిచేసే వారికే పట్టం...**

**- ఐకమత్యంతో మిర్యాలగూడ క్లీన్ స్వీప్ చేద్దాం...!**

**- ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాస్ వార్నింగ్**



**మిర్యాలగూడ, జనవరి 15,( ప్రజాజ్యోతి ):**

13 నెలలుగా నియోజకవర్గంలో వ్యవహారాలన్నీ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నానని పార్టీ ప్రతిష్ట దెబ్బతినేలా వర్గాలు, గ్రూపులు కడితే అందరి లెక్కలు తేలుస్తానని,ఇప్పటివరకు ఒక లెక్కా...ఇప్పటినుండి మరో లెక్క అంటూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్‌ఆర్ ) మాస్ వార్నింగ్ ఇచ్చారు. తన సామాజిక వర్గాన్ని ఎత్తిచూపుతూ కొందరు పనిగట్టుకొని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, సామాజిక సేవలతో అందరివాడుగా గుర్తింపు పొందానని, కుల, మతాలకు అతీతంగా అందరి ఆదరణతో ఎమ్మెల్యేగా వచ్చానని అన్నారు. తాను డబ్బు సంపాదన దయ్యం తో రాలేదని సేవ చేసేందుకే వచ్చానని అన్నారు. కాంగ్రెస్ లో ప్రతి నాయకుడు కూడా పార్టీ ప్రతిష్ట పెరిగేలా పరిచేయాలని కోరారు. సొంత ప్రయోజనాలతో వర్గాలు,గ్రూపులు కడితే సహించేది లేదని, అధిష్టానం దృష్టికి తీసుకుపోయి అందరి లెక్కలు తేలుస్తానని అన్నారు. గ్రూపులు కట్టే వారిని కార్యకర్తలే తరిమికొట్టాలని పిలుపుని చ్చారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గం లో క్లీన్ స్వీప్ చేసి అన్నిట్లో మెజారిటీ సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. స్థానిక ఎన్నికల్లో జనాల్లో పనిచేసే వారికి, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసే వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. నాయకుల మెప్పు కోసం భజన చేసే వారికి సీటు దక్కదని స్పష్టం చేశారు. అధిష్టానం నిర్ణయం మేరకు ఎవరికి సీటు దక్కిన అందరం ఐకమత్యంతో పని చేయాలని కోరారు. ప్రభుత్వ కార్యక్రమాలను గడపగడపకు తీసుకుపోయే బాధ్యత ప్రతి కార్యకర్త పై ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళను ప్రతి పేదవాళ్లకు అందిస్తున్నారని, రైతు భరోసా, ఆత్మీయ భరోసా కింద రైతులకు వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయల పంపిణీ కార్యక్రమం మొదలవుతుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 5 హామీలను ప్రజల్లోకి తీసుకుపోవాలని అన్నారు. అనంతరం 15 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్,రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య యాదవ్, మాలి కాంత రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి ,దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, వల్లంపట్ల అబ్రహం, కోలా సైదులు, పెరుమాండ్ల రాజు, నాగేష్ కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## సంగారెడ్డి బహిరంగ సభ
## "వాల్ పోస్టర్ " ఆవిష్కరణ

**సంగారెడ్డి మహాసభలను జయప్రదం చేయాలి**

**– సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహ్మ**



**భూదాన్ పోచంపల్లి, జనవరి 15 (ప్రజాజ్యోతి )**

ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. బుధవారం భూదాన్ పోచంపల్లి పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో "వాల్ పోస్టర్ "ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ఉద్యమాల దిక్సూచి, పోరాటాల సారధి, కష్టజీవుల గొంతుక సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నామని భారీ బహిరంగ సభకు ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిధులుగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బృందాకరత్, కామ్రేడ్ బి.వి. రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం తదితర కేంద్ర, రాష్ట్ర నాయకత్వం పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పొన్నమోని కృష్ణ, సిపిఎం నాయకులు రామసాని అనిల్ రెడ్డి, ఉప్పనూతల యాదగిరి, ఎస్.కే. అలీ, ముషం శివ, సీతా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి**



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**

పేద వర్గాలు, కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. బుధవారం నల్గొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి నల్లగొండ పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం ( ఐ ఎన్ టి యు సి ) 2025 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంఘానికి, కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐఎన్ టియుసి జిల్లా మాజీ కార్యదర్శి, ముఖ్య సలహాదారు ఎండి. మహమూద్, పట్టణ అధ్యక్షుడు సోలిపురం శంభు రెడ్డి, ఉపాధ్యక్షుడు పోతపాక సహదేవ, కోశాధికారి ఎస్ కె. గౌస్, ప్రధాన కార్యదర్శి బొజ్జ నాగరాజు, కార్యదర్శి పెరిక నరసింహ, సహాయ కార్యదర్శి కొమ్మనబోయిన మల్లయ్యతో పాటు సలహాదారులు, సభ్యులు డి.యాదయ్య, గాదపాక వీరయ్య, జీడిమడ్ల యాదయ్య, కొండా రాములు, సిహెచ్. మహేష్, ఆర్.కిరణ్ కుమార్, వజ్జ నరసింహ, పోతేపాక యాదయ్య, బోడ సోములు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపు పారదర్శకంగా చేపట్టాలి

### – రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్



*మిర్యాలగూడ, జనవరి 15,( ప్రజాజ్యోతి ):*

ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేయనున్ననాలుగు కొత్త పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా వ్యవహరించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి పలు శాఖల అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, వ్యవసాయ కూలీల కోసం ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు బలి శాఖల ఆధ్వర్యంలో టీమ్లను ఏర్పాటు చేయటం జరిగింది అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా ఎంపిక జరగాలని, నిజమైన లబ్దిదారులకు పథకాలు అందేలా అధికారులు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరి శర్మ, తహసిల్దార్ హరిబాబు, వ్యవసాయ శాఖ ఏడి దేవ్ సింగ్, పంచాయతీ రాజ్, రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మ నాన్న పౌండేషన్ సేవలు అభినందనీయం

### జిల్లా మిల్లగౌరవ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి



*నిడమనూరు, జనవరి 15 (ప్రజా జ్యోతి ):*

నిరుపేదకుటుంబాలకు అమ్మ నాన్న పౌండేషన్ ద్వార అందించే ఆర్థిక సేవలు అభినందనీయమని జిల్లా మిల్లగౌరవ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి అన్నారు. నిడమనూరు మండలంలోని బంకాపురం గ్రామంలో ఒంటరి మహిళల పిల్లలకుర్స్ పై చదువుల కోసం అమ్మనాన్నపౌండేషన్ ఆధ్వర్యంలో అందించే ఆర్థికసాయం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024లో అమ్మ నాన్న పౌండేషన్ స్థాపించి వైద్యం, విద్యా, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, వివిద సామాజిక కార్యక్రమాల ద్వార చేసే సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉన్నం చిన్న. వెంకటేశ్వర్లు, వీరమళ్ల శ్రీనివాస్, పాంపాటి యాదగిరి, కుక్కడపు రమేష్, శ్రీనివాసరావు, మురళీదర్ రావు, రాజు, వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, గుండా లింగయ్య. సుబ్బరాజు, బండారు రామయ్య, బోంగరాల శ్రీనివాస్, సూర్యనారాయణ, రాంబాబు, కోటి. రవి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల వితేజలకు బహుమతులు అందజేత...



*హాలియా, జనవరి 15( ప్రజా జ్యోతి )*

సంక్రాంతి పర్వదినం సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా ముగ్గులను వేశారు. ప్రతిభకనబరిచి చక్కని ముగ్గులు వేసిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ద్వితీయ బహుమతి ధాత యువజన కాంగ్రెస్ నాయకులు నకిరేకంటి సైదులు మాదిగ చేతుల మీదుగా విజేతకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, సాంప్రదాయానికి ముగ్గులు ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం రమణయ్య, అవుత సైదయ్య, కత్తి శ్రీనివాస్ రెడ్డి, తిరుమలయ్య, పగిడిమర్రి కోటేష్, జీవన్, పవన్, యాకోబు, వంశీ, బిక్షం, వెంకన్న, ధనమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేపటిలోగా ఉద్యోగాల కోసం వైటిపిఎస్ నిర్వాసితులు దరఖాస్తు చేసుకోవాలి....!

*మిర్యాలగూడ, జనవరి 15, ( ప్రజాజ్యోతి ):*

రేపటిలోగా యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్ట్ ( వై టి పి ఎస్ ) ఉద్యోగాల కోసం నిర్వాసితులు దరఖాస్తులు చేసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వై టి పి ఎస్ నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన వారు 133 కుటుంబాలు ఉండగా, వారిలో 116 మంది ని ఎంపిక చేసామని తెలిపారు. మిగిలిన 17 మందిలో ఒకరు ప్రభుత్వం అందించే నగదు పరిహారానికి అంగీకారం తెలిపారన్నారు. మిగిలిన 16 మంది తమ కుటుంబ సభ్యలలో అర్హులను గుర్తించడంలో వెనక ముందు ఆడుతున్నారన్నారు. కొన్ని కుటుంబాల వారు తమ మనవళ్లకు, ఇతర బంధువులకు ఇచ్చేందుకు సుముఖత చూపుతుండటంతో నిబంధన మేరకు అది సాధ్యం కాకపోవడంతో ఇప్పటివరకు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. వారి అభ్యర్థనను మన్నించాలంటూ స్థానిక ఎమ్మెల్యే సైతం అధికారులకు విన్నవించడంతో సమస్యను జెన్కో బోర్డు అధికారులకు పంపడం జరిగిందన్నారు. వ్యవసాయ భూములు కోల్పోయిన వారు 520 మంది ఉండగా దాదాపు 400 కుటుంబాలు జాబ్ కార్డు పొందేందుకు ముందుకు రాగా, మిగిలిన 125 కుటుంబాల లో జాబ్ కార్డ్ ఎవరికి ఇవ్వాలని సందిగ్ధంలో ఉన్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు సుముఖంగా లేరని వారి వలన సమస్యకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించలేదన్నారు. ల్యాండ్ లూజర్ గా గుర్తించేందుకు మరికొందరు భూమికి సంబంధించిన సరైన పత్రాలు అందజేయలేకపోతున్నారని దీనివలన వ్యవహారం ముందుకు సాగటం లేదని అన్నారు. జెన్కో బోర్డు నిర్ణయం మేరకు తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. అర్హులైన వారు ఉద్యోగాల కల్పన కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆయన వెంట తహసిల్దార్ హరిబాబు, అఫ్రోజ్ తదితరులు ఉన్నారు.




## రోడ్ భద్రతపై అవగాహన కలిగి ఉండాలి. ఎస్ఐ




*నాగారం జనవరి 15 ప్రజా జ్యోతి*

జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు పురస్కరించుకుని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నాగారం మండల కేంద్రం లోని సూర్యాపేట జనగామ జాతీయ రహదారి 365 బి పై ఎస్సై ఐలయ్య బుధవారం వాహనదారులకు, ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి వ్యక్తి బాధ్యత అన్నారు. హెల్మెట్, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దన్నారు. మద్యం తాగి డ్రైవ్ చేయొద్దని, సెల్ఫోన్ వాడొద్దని, సీట్ బెల్ట్ ధరించాలని, వేగంగా నడపొద్దని, రోడ్ల పైన వాహనాలను నిలుపొద్దని చెప్పారు. వాహదారులు ,వాహన పత్రాలను లైసెన్స్ ను కలిగి ఉండాలన్నారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "మహిళా సాధికారత" పై సర్వే




*భూదాన్ పోచంపల్లి, జనవరి 15 (ప్రజాజ్యోతి )*

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ -1, యూనిట్ -2 వాలంటీర్ల ఆధ్వర్యంలో ముక్తపుర్ గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక శీతాకాల శిబిరంలో బుధవారం రోజు ఉదయం ఎన్ఎస్ఎస్ అధికారులు దుర్గం సాయివర్ధన్ మరియు వి. జ్యోతి ముక్తాపూర్, చింతబావి గ్రామాలలో "మహిళా సాధికారత" పై ఇంటింటికి వెళ్లి ఎంత మంది మహిళలు చదువుకున్నారు, ఎంతమంది ఉద్యోగం చేస్తున్నారు, విద్యాభ్యాసాని మధ్యలో ఆపేసిన వారు ఎంతమంది అని వివిధ అంశాలపై ప్రజలను అడిగి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాలంటర్లు పాల్గొన్నారు.

## రైతు భరోసా, కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లపై అన్ని శాఖల అధికారుల సమావేశం



*మఠంపల్లి జనవరి 15 ప్రజా జ్యోతి*

మఠంపల్లి మండల కేంద్రంలో ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎమ్మార్వో ఎల్.మంగ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ల కార్డులు మంజూరు విధివిధానాలపై పంచాయతి కార్యదర్శులకు, వ్యవసాయ శాఖ అధికారులకు దిశా నిర్దేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రవి, ఎంపీడీవో శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

## పాపన్న విగ్రహానికి రేఖ ఫౌండేషన్ రూ. లక్ష విరాళం



*నాగారం జనవరి 15 ప్రజా జ్యోతి.*

నాగారం మండల కేంద్రం లో కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పుతున్న సర్దార్ సర్వాయ్ పాపన్న విగ్రహనికి జిల్లా కాంగ్రెస్ నాయకులు జాజుల వీరయ్య విజ్ఞప్తి మేరకు తన వంతు సహకారంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రేఖ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి రేఖ బోయినపల్లి 1 లక్ష రూపాయలు చెక్ ను విరాళంగా తన సొంత గ్రామం అడివేంల లో సంఘ నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన వెంకట బిక్షం, గౌడ సంఘం నాయకులు ఆనంతుల వెంకటయ్య ఆనంతుల యాదగిరి ఆనంతుల సోమశేఖర్, కాంగ్రెస్ నాయకులు అక్కెనపల్లి వెంకన్న ఎలుక క్రాంతి పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండగా ... రూ. 1లక్ష 25 వేల ఆర్థిక సహాయం

*మిర్యాలగూడ, జనవరి 15, ( ప్రజాజ్యోతి ):*



అకాలంగా మృత్యువాత పడిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచి స్నేహ ధర్మానికి ఆదర్శంగా నిలిచారు వారు. మిర్యాలగూడ పట్టణంలోని నాగులపాటి నరసింహారావు అకాల మరణంతో వారి కుటుంబ సభ్యుల పరిస్థితి ఇబ్బందికరంగా మారడంతో ఆ కుటుంబానికి ఎంతో కొంత సహాయ పడాలనే ఉద్దేశంతో, అతని మిర్యాలగూడ హైస్కూల్ పదో తరగతి ( 1999-2000 బ్యాచ్ ) స్నేహితులందరూ కలిసి 1లక్ష 25 వేల రూపాయల ఎల్ఐసి లో పిక్స్ చేసి బుధవారం బాండ్ తోపాటు, కొంత నిత్యవసర సరుకులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ , లోకేష్, ప్రకాష్, నాగేందర్ , సంతోష్ , విజయ్ , ప్రవీణ్ పరమేష్, శ్రీనివాస్ మిత్రబృందం పాల్గొన్నారు .

# జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

*నల్గొండ, జనవరి 15 (ప్రజాజ్యోతి)*



బిసి రిజర్వేషన్ల పై అసెంబ్లీలో చట్టం చేసి 42 శాతం జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా బిసి జేఏసీ చైర్మన్ పెండెం ధనుంజయ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దేశంలో జరిగే జనగణనతో పాటు కులగణన కూడా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న హైదరాబాదులో బిసి మేధావుల సదస్సును బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షతన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బిసి సంఘాల నాయకులు, బిసి ఉద్యోగులు, మహిళా విభాగం నాయకురాలు, యువత పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# చెరువులో పడి వలస కూలి మృతి

*మిర్యాలగూడ, జనవరి 15,( ప్రజాజ్యోతి ):*



మిర్యాలగూడ మండలంలోని ఆలగడప చెరువులో పడిసకూలి బైండ్లగోవిందు (50) మృతి చెందినట్లు రూరల్ ఎస్సై పి.లోకేష్ బుధవారం తెలిపా రు. గద్వాలజిల్లా ధరూర్ మండలం మన్నాపురం గ్రామానికి చెందిన మృతుడు రోడ్డు నిర్మాణ పనులకు కూలిగా పని చేస్తుంటాడు. కోదాడ – జడ్చర్ల హైవే నిర్మాణ పనుల కోసం వచ్చి ఆళ్లగడ్డపల్లి టోల్ గేట్ సమీపంలో నివాసం ఉంటున్నాడు. మద్యానికి బానిసైన మృతుడు మంగళవారం నుండి కనపడకుండా పోయాడు. బుధవారం అలగడప గ్రామ సమీపంలోని చెరువులో అతని మృతదేహం వెలుగు చూసింది. మద్యం మత్తులో చెరువులో పడి చనిపోయినట్లు ప్రాథమికంగా అంచనాకొచ్చారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# తెలుగు సంస్కృతికి ప్రతీక ముగ్గుల పోటీలు....

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు....**



*మోతె జనవరి 15( ప్రజాజ్యోతి ):*

తెలుగు సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో కీర్తిశేషులు ఒగ్గు లింగయ్య, వెంకటమ్మ జ్ఞాపకార్థం సంక్రాంతి పండుగ సందర్భంగా భగత్ సింగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు మరియు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సంస్కృతి ,సాంప్రదాయాలకు ముగ్గులు చిహ్నం అన్నారు. అన్ని పండగలు కన్నా సంక్రాంతి పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు దోహదపడతాయని అన్నారు. భగత్ సింగ్ యువజన సంఘం అధ్యక్షులు బూడిద లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామ వాస్తవ్యులు ఎస్సై వినయ్ కుమార్, ఎక్సైజ్ ఎస్సై మట్టిపల్లి గురవయ్య, భగత్ సింగ్ యువజన సంఘం ఉపాధ్యక్షులు కిన్నెర పోతయ్య ప్రధాన కార్యదర్శి కొమ్ము క్రాంతికుమార్ సభ్యులు బూ దురు శ్రీనివాస్, బూడిద సైదులు, ఉపాధ్యాయులు కోరిపల్లి సైదులు, డీలర్ కోరిపల్లి విక్రమ్, విజయ్, సతీష్, మట్టిపల్లి దేవలింగం, పాలకూరి లింగస్వామి, లక్ష్మి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం

**శారీరక దారుఢ్యం వస్తుంది**

**వాలీబాల్ లీగ్ విజేతలకు బహుమతి ప్రధానం చేసిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

*సంస్థాన్ నారాయణపురం, జనవరి 15, (ప్రజాజ్యోతి ):*




క్రీడలతో శారీరక ఆరోగ్యం మానసిక ఉల్లాసం పెరుగుతుందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. సంస్థ నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు నియోజకవర్గస్థాయి వాలీబాల్ లీగ్ సీజన్ 2 పోటీలను బిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత సాగర్ నిర్వహించారు. వాలీబాల్ పోటీలలో మొదటి బహుమతి చిన్న కొండూరు జట్టుకు, రెండో బహుమతి చందూరు జట్టుకు, తృతీయ బహుమతి నారాయణపురం జట్టుకు లభించాయి. గెలుపొందిన క్రీడాకారులకు మునుగోడు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడలలోనూ రాణించాలన్నారు. క్రీడా పోటీలను నిర్వహించి ప్రోత్సహిస్తున్న శివరాత్రి కవితా సాగర్, ఆర్గనైజర్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ, సింగల్ విండో మాజీ చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి,, బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు నల్పరాజు రమేష్, మాజీ ఎంపీటీసీలు గడ్డం పెంటయ్య, దోటి జంగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు లారీ బిక్షం, తెలంగాణ బిక్షం, మాజీ సర్పంచులు జక్కర్తి పాపయ్య, పాండురంగ నాయక్, కొండ శ్రీను, నాయకులు రాసాల వెంకటేశం, గంగాదేవి సత్తయ్య, ఉప్పల ఆంజనేయులు, చిలువేరు శంకర్, సిద్దగోని శీను, ఎడ్ల సత్తయ్య, జనుకల కిరణ్, రాజు, చంద్రశేఖర్, గిరిబాబు, మురళి, శివ తదితరులు పాల్గొన్నారు.

# పవర్ యువజన సంఘం అధ్యక్షులుగా కుమార్ ఎన్నిక

*భూదాన్ పోచంపల్లి, జనవరి 15 (ప్రజాజ్యోతి)*



మున్సిపాలిటీ లోని ముక్తపుర్ లో పవర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు కొండ మడుగు కృష్ణ స్వామి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా కొండమడుగు కుమార్ ఉపాధ్యాక్షులు పెరుమాండ్ల అశోక్ ప్రధాన కార్యదర్శి దేవిగారి రాము సహాయ కార్యదర్శి కొండమడుగు ఉప్పలయ్య కోశాధికారి బూడిద పరమేష్ సహాయ కార్యదర్శి కొండమడుగు పరమేష్ సాంస్కృతిక కార్యదర్శి కొండమడుగు రాజు క్రీడల కార్యదర్శి మరాఠీ లింగస్వామి ప్రచార కార్యదర్శి కొండమడుగు గిరి ఎన్నికయ్యారు. అనంతరం పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవిగారి ధనుంజయ్య కొండమడుగు శ్రీను మీసాల బాస్కర్ కొండమడుగు అశోక్ కుమార్ మల్లేశం రవి కుమార్ మాజీ ప్రధాన కార్యదర్శి కొండమడుగు పాండు మాజీ సహాయ కార్యదర్శి భాస్కర్ కార్యవర్గ సభ్యులు పాల్లోన్నారు.

# పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయాలి

**--పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి**

**--జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**11 మంది ఏయస్ఐ లకు, యస్ఐ లుగా పదోన్నతి**

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*



పదోన్నతి పొందిన యస్ఐ లకు పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ సూచించారు. 11 మంది ఏయస్ఐ లు ,యస్ఐ లుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ బుధవారం వారికి స్టార్ లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యస్పి మాట్లాడుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలతో మమేకం అవుతూ బాధ్యతతో పని చేసి ప్రజల మన్ననలు పొందే విధంగా పని చేయాలి అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా ఉంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకొని బాధితులకు సరి అయిన న్యాయం జరిగే విదంగా పనిచేయాలని ఆదేశించారు. అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందని, దానిని పెంపొందే దిశగా పనిచేసి నల్లగొండ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాజ్ పూర్ గ్రామ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు






*భువనగిరి, రూరల్ జనవరి 15(ప్రజాజ్యోతి )*

యాదాద్రి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి సొంత నిధులతో ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్య క్రమంలో గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ రంగులతో రంగవల్లులను తీర్చిదిద్దరు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు 1వ,2వ,3వ బహుమతులు కాకుండా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు చీరను బహుమతిగా అందించారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ సంతోష.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ,ఈ పండుగ రోజు గ్రామంలోని ప్రజలందరినీ ఈ కార్యక్రమం ద్వారా ఇలా కలుసుకోవడం చాల ఆనందంగా ఉందని అన్నారు.అంతేకాకుండా మహిళా అంటే కేవలం వంట ఇంటికే పరిమితం కాకుండా ఇటువంటి పోటీల్లో పాల్గొంటూ తన గుర్తింపు సాధించుకో వాలన్నారు. రాబోయే కాలంలో క్రికెట్ టోర్నమెంట్ కానీ వివిధ కార్యక్రమాలను చేస్తూ గ్రామ ప్రజలలో చైతన్యం వచ్చేలా కృషి చేస్తున్నానని అన్నారు.ఈ అవకాశా లను సద్వినియోగం చేసుకోవా లన్నారు.ఈ కార్యక్రమంలో తాజ్ పూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్,గ్రామ వార్డు మెంబర్లు పల్లెపాటి బాలమణి, గంజి సందీప్ కుమార్,పండుగ కిరణ్ రాంపల్లి అరుణ్ కుమార్ మరియు వరిగంటి రమేష్ గౌడ్,బొమ్మరపు బాల్ రాజు యస్.కేయాకుబ్,ఎస్కె,అహెమద్, గ్రామ సెక్రటరీ వెంకటేశ్వర్లు మరియు విలేకరులు గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం పై వేటు

**ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన వైద్య సిబ్బంది**

**ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ త్రిపాఠి**

**కాంట్రాక్ట్ ఉద్యోగులను పూర్తిగా ఉద్యోగాల నుండి తొలగింపు**

**రెగ్యులర్ ఉద్యోగుల సస్పెన్షన్**

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక**

**కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో బయటపడ్డ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిర్వాకం**



*నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:*

ముందస్తు అనుమతి లేకుండా గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది మొత్తానికి మొత్తం విధులకు గైర్హాజరు కావడంపై ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ త్రిపాఠి గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అందరిని ఉద్యోగం నుంచి తొలగించడం, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుండి సస్పెండ్ చేశారు. బుధవారం ఆమె గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తో సహా ఎవరు విధులలో లేరు అందరూ విధులకు గైర్హాజరయ్యారు. ప్రభుత్వం బుధవారం ఎలాంటి సెలవును ప్రకటించనప్పటికీ బాధ్యత లేకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మొత్తం ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం శోచనియమని కలెక్టర్ అన్నారు. కాగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి హరిలాల్ మాత్రం ఉపనియామకంపై ఇతరచోట పనిచేస్తున్నారు. కాంటాక్ట్ పద్ధతిపై పని చేస్తున్న ఫార్మసిస్టు శ్యామ్, ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ మాధవి, అటెండరలు శ్రీనివాస్, అరుణ జ్యోతి, ఎల్లమ్మలను ప్రభుత్వ ఉద్యోగాల నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. అలాగే అటెండర్ లక్ష్మీనారాయణ, ఫార్మసిస్ట్ భాగ్యమ్మ రెగ్యులర్ ఉద్యోగులను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే ప్రతి ఉద్యోగిపై ఇలాంటి చర్యలే తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నప్పటికీ ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని గాలికి వదిలేసి సిబ్బంది మొత్తం గైర్హాజరు కావడం బాధాకరమని, అందువల్లనే అందరినీ ఉద్యోగాల నుంచి తొలగించడం, విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. ఇకనైనా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తమ పద్ధతి మార్చుకొని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

## వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ గా కొత్తా లక్ష్మణ్

*నేరేడుచర్ల జనవరి 15 (ప్రజాజ్యోతి)*



వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ గా నేరేడుచర్ల పట్టణానికి చెందిన ఆర్య వైశ్య ప్రముఖులు కొత్తా లక్ష్మణ్ నియామకమైనారు. ఈ మేరకు వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి బుధవారం నియామక పత్రం అందజేశారు. లక్ష్మణ్ 2023 నేరేడుచర్ల వాసవి క్లబ్ అధ్యక్షులుగా విశేష రీతిలో సేవా కార్యక్రమాలు నిర్వహించి వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్, జిల్లా అవార్డులు అందుకున్నారు. అలాగే 2024లో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ గా పని చేసి జోన్ లోని వాసవి మరియు వనితా క్లబ్ లు విస్తృతస్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేశారు. సేవా కార్యక్రమాలపై ఆయనకున్న చిత్తశుద్ధిని పరిగణలోకి తీసుకొని 2025 సంవత్సరానికి డిస్ట్రిక్ట్ చైర్మన్ గా నియామకమైనారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తనపై అపార నమ్మకం ఉంచి డిస్ట్రిక్ట్ గవర్నర్ గా నియమించిన జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మణ్ నియామకం నేరేడుచర్ల వాసవీ మరియు వనితా క్లబ్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్ష వ్యక్తం చేశారు.

## సీసీ రోడ్డు శంకుస్థాపన



*నేరేడుచర్ల, జనవరి 15(ప్రజా జ్యోతి ):*

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ్ సహకారంతో మండల పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్నవెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, సైబర్ నేరాల పై జాగ్రత్త వహించండి

**యస్ఐ లక్ష్మి నర్సయ్య**



*పాలకవీడు, జనవరి 15(ప్రజాజ్యోతి ):*

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు పాలకీడు యస్ఐ లక్ష్మీ నరసయ్య కోమటికుంట లో సైబర్ నేరాలపైన పోలీసు కళాభృందం తో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఎటిఎమ్ కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, అని ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత ఫోటోలను డి పి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ న అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టినతేదీలను, ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ హరీష్, హోంగార్డ్ లక్ష్మయ్య, రవి, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి, క్రిష్ణ, చారి, ప్రజలు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే సహించేదిలేదు: నిడమనూరు మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి



*నిడమానూరు, జనవరి 15(ప్రజా జ్యోతి ):*

విధి నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగులు నిర్లక్ష్యం చేస్తే సహించేదిలేదని నిడమనూరు మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి అన్నారు. మంగళవారం నిడమనూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులలకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమ పథకాల అమలులో ప్రతి ఓక్కరూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యవహరించాలన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా పై అధికారుల దృష్టికి తీసుకరావాలన్నారు. విది విదానాలు, అమలు ప్రక్రియ. భూముల సర్వేలో చేపట్టాల్సిన పద్ధతులపై తులియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ వెంకటేశం, అధికారులు, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి





*కొండమల్లేపల్లి, జనవరి 15, (ప్రజాజ్యోతి );*

మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో భారత్ పెట్రోల్ బంక్ మూలమలుపు వద్ద లారీ ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం గుడిపల్లి మండల పరిధిలోని సురపల్లి గ్రామానికి చెందిన మారెపల్లి ప్రేమకుమార్ (27) చిలకమర్రిలోని విజయవర్ధన్ కాటన్ మిల్లులో సూపర్వైజర్ గా పనిచేస్తున్నాడు. ప్రేమక్కుమార్ అదే మిల్లులో పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన అర్జున్ సహానితో కలిసి తన బైక్ మీద పని నిమిత్తం టివిఎన్రెడ్డి కాటన్ మిల్లుల వద్దకు వెళ్ళి అక్కడ పని ముగించుకొని తిరిగి వస్తుండగా మార్గం మధ్యలో కొండమల్లేపల్లి సమీపాన హైదరాబాద్ రోడ్డులో భారత్ పెట్రోల్ బంక్ వద్దకు రాగానే మూల మలుపు వద్ద కొండమల్లేపల్లి నుండి వస్తున్న అతివేగంగా అదుపు తప్పి వచ్చి బైక్ను ఎదురుగా ఢీకొనడంతో వారిద్దరి తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు ప్రేమ్కుమార్ తండ్రి మారేపల్లి పిలుపు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కారు ఢీకోని వ్యక్తి మృతి

*మిర్యాలగూడ, జనవరి 15, (ప్రజాజ్యోతి ):*



కారు ఢీకొని ద్విచక్రవాహనదారుడు మృతి చెందిన ఘటన వేములపల్లి మండలం మొల్కపట్నం శివారులో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ డి వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం వేములపల్లి మండలం పరిధిలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన పోరెడ్డి వెంకటరమణారెడ్డి మంగళవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో తన ద్విచక్రవాహనంపై శెట్టిపాలెం నుండి తన గ్రామానికి వెళుతుండగా మార్గం మధ్యలో చేదురు బావి పంపు దగ్గర తనకు ఎదురుగా వస్తున్న ఎర్టిగా కారును డ్రైవర్ బొల్లెద్దు నవీన్ అజాగ్రత్తగా, అతివేగంగా నడుపుకుంటూ వచ్చి మృతుడు వెంకటరామిరెడ్డి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టాడు, ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన వెంకటరామిరెడ్డి ని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించారు. బుధవారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ వెంకటరమణారెడ్డి మృతి చెందినట్లు తెలిపారు.. మృతుని భార్య పోరెడ్డి అనిత ఇచ్చిన ఫిర్యాదు ను అనుసరించి కారు డ్రైవర్ బొల్లెద్దు నవీన్ పై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ పథకాల అమలును పకడ్బందీగా అమలు చేయాలి

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను నల్గొండ జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఇందుకుగాను ప క్కా ప్రణాళిక తో గ్రామాలకు వెళ్లాలని అ న్నారు. ఈ నాలుగు పథకాలను రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేయనున్న దృష్ట్యా ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఆయా పథకాల కు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన, గ్రామసభల నిర్వహణ, అర్హుల జాబితా ఆమోదం వంటివి పూర్తి చేయాలని చెప్పారు. ఈ పథకాల పకడ్బందీ అమ లు కోసం నియోజకవర్గాల వారిగా ప్రత్యేక అధికారులను నియమించడమే కాకుండా, జిల్లా అధికారులు మండల స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించే విధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల అమలుపై బుధవారం ఆమె ఉదయాదిత్య భవన్లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ నాలుగు ప్రాధాన్యత పథకాల అమలుకు సూచనలు ఇస్తూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఈ పథకాలను అమలు చేయాలని చెప్పారు. రైతు భరోసా కి సంబంధించి భూభారతి పోర్టల్ నుండి పట్టాదారు పాసుపుస్తకాలు కలిగి ఉన్న వారి వివరాలన్నిటిని హార్డ్ కాపీలను మండల వ్యవసాయ అధికారికి డేటా ఇవ్వడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి, తహసిల్దారులు బుధవారమే సంబంధిత డేటాను డౌన్లోడ్ చేసుకొని ఈనెల 16 నుండి 20 వరకు గ్రామాలలో సర్వే నంబరు వారిగా సర్వే చేసి వ్యవసాయానికి యోగ్యం కాని భూములను గుర్తించే పనిని చేయాలని ఆదేశించారు. ఈ బృందంలో వ్యవసాయ విస్తరణ అధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లేదా ఎవరైనా ఒక రెవెన్యూ అధికారి ఉండాలని, వీరు వ్యవసాయయోగ్యం కానీ భూములను కేటగిరి వారిగా నమోదు చేయాలని, ఇందులో లే అవుట్లు, ప్లాట్లు, ఇండ్లు, రాళ్ల రప్పలు, గుట్టలున్న భూములు, తదితర భూములను ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం గుర్తించి ప్రభుత్వం



పంపించిన ప్రొఫార్మాలో నింపాలని ఆదేశించారు. దీనిని తహసిల్దారు, వ్యవసాయ అధికారి ధ్రువీకరించాలన్నారు. ఈనెల 21 నుండి 24 వరకు గ్రామపంచాయతీ వారిగా గ్రామసభలు నిర్వహించి గుర్తించిన వ్యవసాయానికి యోగ్యం కాని భూముల చదివి వినిపించి ఆమోదం తీసుకోవాలని, అదే సమయంలో ఎప్పటికప్పుడు డేటాను ఆన్లైన్ చేయాలని తెలిపారు. ఈనెల 25న జిల్లా ఇన్చార్జి మంత్రితో అర్హుల జాబితా ఆమోదం తీసుకుని, ఈనెల 26 నుండి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 2023–24 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద కనీసం 20 రోజులు పని చేసిన వారి జాబితా రాష్ట్రస్థాయి నుండి గ్రామసభల నిర్వహణలోపు వస్తుందని, ఆ జాబితాను గ్రామసభల్లో చదివి వినిపించి ఆ జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే పది రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. నూతన రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులన్నింటిని గ్రామసభల్లో చదివి వినిపించి ఆమోదం తీసుకోవాలని, ఈనెల 26న కనీసం 10 శాతం నూతన రేషన్ కార్డులు ఇవ్వాల్సి ఉంటుందని ఆ విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అర్హత పొందిన ఆన్లైన్ డేటా జాబితాను రెండు రోజుల్లో సూపర్ చెక్ పూర్తి చేయాలని, అలాగే ఏదైనా గ్రామం, మండలానికి సంబంధించి బదిలాయించే దరఖాస్తులను సైతం ఈనెల 17 లోగా పూర్తి చేయాలని చెప్పారు. ఈనెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో ప్రాధాన్యత క్రమంలో లబ్ధిదారుల జాబితాను ఆమోదించాలని, అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రితో జాబితాను ఆమోదించి పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి శ్రావణ్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

---

# ఈనెల 26 నుండి నాలుగు ప్రభుత్వ పథకాలు షురూ

**– ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డుల పంపిణీ**

**– ఇప్పటికే కొన్ని పథకాలకు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి**

**ఈనెల 21నుండి 24 వరకు మరికొన్ని పరిశీలన**

**– సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**

**మిర్యాలగూడ, జనవరి 15, ( ప్రజాజ్యోతి ):**

ఈనెల 26 తారీకు నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలను మరో నాలుగు పథకాలు అమలు కానున్నట్లు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలంపాటి తెలిపారు. బుధవారం స్థానికంగా తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను జిల్లావ్యాప్తంగా ప్రాథమికంగా 14వేల మంది దరఖాస్తు దారులు అర్హులుగా గుర్తించామన్నారు. వారిలో ముందుగా వితంతువులు, వికలాంగులు, నిరుపేదలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇప్పటికే ఈ పథకానికి సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన జరిగిందన్నారు. రైతు భరోసా పథకం కింద ప్రతి ఎకరానికి 12,000 చొప్పున రైతులకు అందించే పథకం కూడా మొదలవుతుందన్నారు. ఈ పథకానికి కొత్తగా ఏర్పాటు చేసిన నిబంధనల ప్రకారం సాగుకు అనుకూలమైన భూములకు మాత్రమే పథకం వర్తిస్తుందన్నారు. లేఅవుట్లు వేసిన భూములు, నాలా కన్వెన్షన్ జరిగిన భూములు, కాలవలు,రోడ్ల కింద సేకరించిన భూములకు రైతుబరోసా




పథకం వర్తించదన్నారు. వీటిని క్షేత్రస్థాయి పరిశీలన జరపాల్సి ఉందని, ఈనెల 16 నుండి 20 వరకు రెవిన్యూ, వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన జరిపి 21 నుండి 24 వరకు గ్రామ సభలో లిస్టు ఏర్పాటు చేస్తారన్నారు. ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 అందించేందుకు పథకం సిద్ధమైందని ఈ పథకం పొందాలంటే లబ్ధిదారులు ఉపాధిహామీపథకం జాబ్ కార్డు కలిగి ఉండి, సంవత్సరంలో 20 పని దినాలు ఉండాలని, ఎలాంటి భూమిలేని పేద కూలీలు అర్హులని అన్నారు. కొత్త రేషన్ కార్డులు అందించేందుకు ఆయా గ్రామపంచాయతీ సెక్రటరీలు క్షేత్రస్థాయి పరిశీలన జరపనున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా సుమారు 30 వేల దరఖాస్తులు రాగా, మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో సుమారు ఎనిమిది వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈనెల 16 నుండి 20వ తారీకు వరకు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి 21 నుండి 24 వరకు గ్రామ సభలో ఎంపిక లిస్టు ఉంచుతారని, గ్రామసభ ఆమోదం తర్వాత 26 నుండి పథకం అమల్లోకి వస్తుందని అన్నారు. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపడుతున్నామని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరిబాబు, సిబ్బంది ఉన్నారు.